24-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - మీకు చాలా విచిత్రమైన గురువు లభించారు, మీరు వారి శ్రీమతంపై నడిచినట్లయితే ద్వికిరీటధారీ దేవతలుగా అవుతారు"

ప్రశ్న:- చదువులో ఎప్పుడూ అలసట రాకూడదు అంటే దానికి సహజమైన పురుషార్థం ఏమిటి?

జవాబు:- చదువు మధ్యలో ఎప్పుడైనా నిందా-స్తుతి, మాన-అవమానాలు జరిగితే, ఆ సమయంలో స్థితి సమానంగా ఉండాలి, దానిని ఒక ఆటగా భావించినట్లయితే ఎప్పుడూ అలసట రాదు. అందరికన్నా ఎక్కువ నింద శ్రీకృష్ణునికి జరిగింది, ఎన్ని కళంకాలను మోపారు, మళ్ళీ అటువంటి శ్రీకృష్ణుడిని పూజిస్తారు కూడా. కావున ఈ నిందలు లభించడమనేది కొత్త విషయమేమీ కాదు, అందుకే చదువులో అలసిపోకూడదు. తండ్రి ఎప్పటివరకైతే చదివిస్తూ ఉంటారో అప్పటివరకు చదువుతూనే ఉండాలి.

పాట:- ఓ కృష్ణా, జీవితానికి ఆధారము నీ నామమే... (బన్వారీ రే జీనే కా సహారా తేరా నామ్...)

ఓం శాంతి. ఇలా ఎవరన్నారు? ఆజ్ఞాపించింది ఎవరు మరియు ఎవరిని? ఇది పిల్లలైన మీకే తెలుసు, మిమ్మల్నే గోప-గోపికలు అని అంటారు. కావున వారు తమ తండ్రి అయిన గోపీ వల్లభుడిని తలచుకున్నారు. పరమపిత పరమాత్మ తప్ప ఇటువంటి తండ్రి ఇంకెవరూ ఉండరు. ఎవరైతే ఒకప్పుడు ఉండి వెళ్ళారో, వారినే తలచుకుంటారు. వారికి తర్వాత గాయనము జరుగుతుంది. ఉదాహరణకు - క్రైస్టు వచ్చారు, వారు క్రిస్టియన్ ధర్మాన్ని స్థాపించిన తర్వాత ఎక్కడికీ వెళ్ళిపోలేదు, వారు పాలన అయితే తప్పకుండా చేయాలి, పునర్జన్మలలోకి రావాల్సి ఉంటుంది. కాకపోతే ఎవరైతే ధర్మ స్థాపన చేసి వెళ్ళారో, వారికి ప్రతి సంవత్సరము జన్మదినం జరుపుతారు. భక్తి మార్గంలో వారిని తలచుకోవడం జరుగుతుంది. అదే విధంగా ఈ రోజుల్లో దసరా ఉత్సవాన్ని కూడా జరుపుకుంటారు. జరుపుకోవడం జరుగుతుందంటే తప్పకుండా శుభకరమే అని అర్థం. ఎవరైనా ఏదైనా మంచి చేసి వెళ్తే వారి ఉత్సవాన్ని జరుపుకుంటారు. దీపావళి ఉత్సవాన్ని కూడా జరుపుకుంటారు. శ్రీకృష్ణ జయంతిని జరుపుకుంటారు. ఎవరైతే ఒకప్పుడు ఉండి వెళ్లారో, వారి ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఇప్పుడు ఈ రాఖీ ఉత్సవము మొదలైనవాటిని ఎందుకు జరుపుకుంటారు, ఏమి జరిగింది అన్నది భారతవాసులకు తెలియదు. క్రైస్టు-బుద్ధుడు మొదలైనవారైతే ధర్మ స్థాపన చేయడానికి వచ్చారని తెలుసు. ఈ సమయంలో అందరూ అసురీ సాంప్రదాయంవారిగా ఉన్నారు. మీరు ఈశ్వరీయ సాంప్రదాయంవారు. ఇప్పుడు తండ్రి అయిన రాముడు వచ్చి దైవీ శ్రేష్ఠాచారులుగా తయారుచేస్తున్నారు అని చెప్పవచ్చు, లేదా పరమపిత వచ్చి స్వర్గం యొక్క ప్రారంభోత్సవాన్ని చేస్తున్నారని అనగా పునాదిని వేస్తున్నారని కూడా అనవచ్చు. ఓపెనింగ్ సెరిమనీ అని కూడా అనవచ్చు. భారత్ లో శ్రేష్ఠాచారులైన మహారాజులు-మహారాణులు ఒకప్పుడు ఉండి వెళ్ళారు, సత్యయుగ దేవీ-దేవతలు ద్వికిరీటధారులుగా ఉండేవారు. పవిత్రతా కిరీటము కూడా ఉండేది మరియు రత్న జడితమైన కిరీటము కూడా ఉండేది. వికారీ రాజులకు కేవలం రత్న జడితమైన కిరీటము ఉంటుంది. ద్వికిరీటధారులకు సింగిల్ కిరీటం వారు పూజిస్తారు. కానీ వారు ఎప్పుడు ఉండి వెళ్ళారు, ఎలా రాజ్యాన్ని పొందారు, ఇది ఎవరికీ తెలియదు. లక్ష్మీ-నారాయణులు ఎంత శ్రేష్ఠమైన ద్వికిరీటధారీ దేవీ-దేవతలుగా ఉండేవారు, వారిని ఆ విధంగా శ్రేష్ఠంగా తయారుచేసేవారు ఎవరు, ఇది తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. ఇప్పుడు దసరాను జరుపుకుంటారు, తప్పకుండా ఏదో జరిగింది కావుననే దసరా జరుపుకుంటారని మీకు తెలుసు. రావణుడిని కాలుస్తారు, కానీ అతను కాలే వస్తువేమీ కాదు. ఇప్పుడు అతని రాజ్యం పూర్తవుతుంది. ఎప్పటివరకైతే రామ రాజ్యం స్థాపనవ్వదో, అప్పటివరకూ ఈ భ్రష్టాచారీ రాజ్యం కొనసాగనున్నది. రావణ రాజ్యం సమాప్తమై రామ రాజ్యం స్థాపనయ్యింది, ఆ ఉత్సవాన్ని జరుపుకుంటూ ఉంటారు. రావణుడిని కాలుస్తారు, తద్వారా తప్పకుండా భ్రష్టాచారీ అసురీ రాజ్యం ఉందని నిరూపిస్తారు. భ్రష్టాచారానికి కూడా గ్రేడ్లు ఉంటాయి. భ్రష్టాచారము ద్వాపరం నుండి మొదలవుతుంది. మొదట 2 కళల భ్రష్టాచారము ఉంటుంది, ఆ తర్వాత 4 కళలు, ఆ తర్వాత 8 కళలు, 10 కళలు, అలా పెరుగుతూ-పెరుగుతూ 16 కళల భ్రష్టాచారముగా అయ్యింది. ఇప్పుడు మళ్ళీ 16 కళల భ్రష్టాచారులను మార్చి 16 కళల శ్రేష్ఠాచారులుగా తయారుచేయడం ఒక్క తండ్రి పనే.

తండ్రి అర్థం చేయిస్తారు - ఈ సమయంలో రావణ రాజ్యముంది. రామ రాజ్యం శ్రేష్ఠమైన రాజ్యము. ఇప్పుడది భ్రష్టమైపోయింది. శ్రేష్ఠాచారీ భారత్ ను స్వర్గము అని అంటారు. అదే రాజ్యం ఇప్పుడు భ్రష్టాచారిగా అయిపోయింది.

ఇప్పుడు తండ్రి అంటారు - భ్రష్టాచారీ రాజ్యాన్ని శ్రేష్ఠాచారీ రాజ్యంగా తయారుచేయడానికి నేను వచ్చాను. యాదవ కులము కూడా ఉంది, కౌరవ కులము కూడా ఉంది. యాదవ కులంలో కూడా అనేక ధర్మాలు ఉన్నాయి. ఎవరైతే శ్రేష్ఠాచారీ దైవీ ధర్మానికి చెందినవారిగా ఉండేవారో, వారు ధర్మభ్రష్టులుగా, కర్మభ్రష్టులుగా అయిపోయారు. మళ్ళీ తండ్రి శ్రేష్ఠ కర్మలను నేర్పిస్తారు. భక్తి మార్గంలో ఉత్సవాలను జరుపుకుంటూ వచ్చారు. తప్పకుండా భగవంతుడు వచ్చారు, ఇది 5000 సంవత్సరాల నాటి విషయము. తండ్రి వచ్చి భ్రష్టాచారులను శ్రేష్ఠాచారులుగా తయారుచేసారు. మొత్తం ప్రపంచమంతటినీ శ్రేష్ఠాచారిగా తయారుచేయడం తండ్రి పనే, తర్వాత ఆ ప్రపంచాన్ని పాలన చేయడానికి మిమ్మల్ని పై నుండి పంపిస్తారు. మీరు ఏ దైవీ ధర్మాన్ని అయితే స్థాపన చేసారో, వెళ్ళి దానిని పాలన చేయండి - అని పంపిస్తారు. అలాగని ఎవరూ ఈ విధంగా చెప్పరు, ఆటోమెటిక్ గా డ్రామానుసారంగా ఇలా జరుగుతుంది. మీరు శ్రేష్ఠాచారులుగా అవుతారు, అప్పుడు సృష్టి కూడా సతోప్రధానంగా, శ్రేష్ఠాచారిగా అవుతుంది. ఇప్పుడైతే 5 తత్వాలు కూడా తమోప్రధానంగా ఉన్నాయి. ఎంతగా అతలాకుతలం అవుతూ ఉంటుంది. మనుష్యులు ఎంత దుఃఖితులుగా అవుతారు. కోట్లల్లో నష్టం జరుగుతుంది. సత్యయుగంలో ఈ ఆపదలేవీ ఉండవు. ఆపదలు నరకంలో ఉంటాయి. ఆపదలు కూడా మొదట 2 కళలవి ఉండేవి, ఇప్పుడు 16 కళలవిగా అయిపోయాయి. ఇవన్నీ విస్తారంగా అర్థం చేయించవలసిన విషయాలు మరియు ఎంతో సహజమైనవి, కానీ అర్థం చేసుకోరు, అలాగే అర్థం చేయించలేరు కూడా. ఈ రావణుడిని కాల్చడం ద్వాపరం నుండి మొదలవుతుంది. అంతేకానీ 5000 సంవత్సరాల నుండి అని ఏమైనా అంటారా. భక్తి మార్గం ప్రారంభమైనప్పుడు ఈ ఆపదలు కూడా ప్రారంభమవుతాయి. ఇప్పుడు మళ్ళీ రావణ రాజ్యం యొక్క వినాశనము, రామ రాజ్యం యొక్క స్థాపన ఎలా జరుగుతుంది అనేది మీకు తెలుసు. రావణుడు అంటే ఏమిటి అనేది మనుష్యులకు తెలియదు. తండ్రి అంటారు - లంక అంటూ ఏమీ లేదు. సత్యయుగంలో లంక ఉండదు. చాలా కొద్దిమంది మనుష్యులు ఉంటారు. యమునా నదీ తీరము ఉంటుంది. అజ్మేర్ లో వైకుంఠము యొక్క మోడల్ ను కూడా చూపిస్తారు కానీ అర్థం చేసుకోరు. బంగారు మహళ్ళు మొదలైనవి తయారుచేయడానికి అక్కడ పెద్ద సమయమేమీ పట్టదు. మిషన్లపై వెంటనే కరిగించి టైల్స్ తయారుచేస్తారు.

ఈ సైన్స్ ఏదైతే ఉందో, దేని ద్వారానైతే వినాశనం జరుగుతుందో, అదే మళ్ళీ మీకు అక్కడ ఉపయోగపడుతుందని పిల్లలైన మీకు తెలుసు. ఇప్పుడు ఈ ఏరోప్లేన్లు మొదలైనవాటిని సంతోషం కోసం తయారుచేస్తారు, తర్వాత వీటి ద్వారానే వినాశనం చేస్తారు. కావున ఈ ఏరోప్లేన్లు సుఖం కోసమూ ఉన్నాయి, అలాగే దుఃఖం కోసం కూడా ఉన్నాయి. అల్పకాలికముగా సుఖము ఉంటుంది. ఈ వస్తువులన్నీ ఈ 100 సంవత్సరాలలోనే వెలువడ్డాయి. అంటే ఈ 100 సంవత్సరాలలోనే ఇదంతా జరిగింది. అంటే మీరు ఆలోచించండి - వినాశనం జరిగిన తర్వాత, కొత్త ప్రపంచంలో ఈ వస్తువులన్నీ ఎంత కొద్ది సమయంలో తయారైపోతాయి. అక్కడ బంగారు మహళ్ళు వెంటనే తయారైపోతాయి. భారత్ లో వజ్రాలతో పొదగబడిన బంగారము, వెండి మహళ్ళు ఎన్ని తయారవుతాయి. అక్కడ పెద్ద దర్బార్లు ఉంటాయి. రాజులు మొదలైనవారు పరస్పరం కలుసుకుంటూ ఉంటారు. దానిని పాండవ సభ అని అనరు. దానిని లక్ష్మీ-నారాయణుల రాజధాని సభ అని అంటారు. రాకుమారులు-రాకుమారీలు అందరూ వచ్చి కూర్చుంటారు. బ్రిటీష్ గవర్నమెంట్ ఉన్నప్పుడు రాకుమారులు, రాకుమారీలు, మహారాజుల యొక్క పెద్ద సభ జరిగేది. అందరూ రాజ్య కిరీటాలను ధరించి కూర్చునేవారు. నేపాల్ కు బాబా వెళ్ళేవారు, అక్కడ రాణా కుటుంబము వారి సభ జరిగేది. పెద్ద కిరీటము ఉన్న రాణాలు కూర్చునేవారు. వారిని మహారాజు-మహారాణి అని అనేవారు, వారిలో కూడా నంబరువారుగా ఉంటారు. రాణులు సభలో కూర్చోరు. వారు పరదా వెనుక ఉంటారు. చాలా ఆర్భాటంగా కూర్చుంటారు. ఇది పాండవ రాజ్యమని నేను అనేవాడిని. వారేమో, మేము సూర్యవంశీయులము అని చెప్పుకునేవారు. వారు ఇక్కడే ఉండేవారు కానీ సింగిల్ కిరీటధారులుగా ఉండేవారు. వారి కన్నా ముందు ద్వికిరీటధారులు ఉండేవారు. ఫలానా వారిని ఎత్తుకుపోయారు, ఇది చేసారు అని శ్రీకృష్ణుని గురించి అనేక విషయాలను రాసేసారు. కానీ అటువంటిదేమీ లేదు.

ఏ ఉత్సవాలైతే గతించిపోతాయో, వాటిని మళ్ళీ జరుపుకుంటూ ఉంటారు. రావణ రాజ్యాన్ని అంతం చేసి రామ రాజ్యాన్ని స్థాపన చేసినటువంటి ఉత్సవాన్ని కూడా జరుపుకుంటారు, దీనినైతే ప్రతి సంవత్సరము జరుపుకుంటారు. దీని బట్టి అసురీ రావణ రాజ్యము 5000 సంవత్సరాల క్రితం కూడా ఉండేదని నిరూపించబడుతుంది. తండ్రి వచ్చారు, వచ్చి రావణ రాజ్యాన్ని వినాశనం చేయించారు. అదే మహాభారత యుద్ధం నిలబడి ఉంది. అంతేకానీ రావణుడు అంటూ ఎవరూ లేరు. రావణుడి పత్నిగా మండోదరిని చూపిస్తారు. కానీ ఆమెకు 10 తలలు చూపించరు. రావణునికి 10 తలలు చూపిస్తారు. విష్ణువుకు 4 భుజాలను చూపిస్తారు. రెండు లక్ష్మివి, రెండు నారాయణుడివి. అలాగే రావణుడికి 10 తలలను చూపిస్తారు - అందులో 5 వికారాలు అతనివి, 5 వికారాలు మండోదరివి. విష్ణు చతుర్భుజుడిని కూడా

అర్థసహితంగా చూపించారు. పూజ కూడా మహాలక్ష్మికే చేస్తారు. మహాలక్ష్మిని ఎప్పుడూ రెండు భుజాలు కలవారిగా చూపించరు. దీపావళి నాడు లక్ష్మినే ఆహ్వానిస్తారు. అలా ఎందుకు, నారాయణుడు ఏం పాపం చేసారు? లక్ష్మికి కూడా నారాయణుడే ధనాన్ని ఇస్తూ ఉండవచ్చు కదా. ఆమె అర్ధ భాగస్వామి. మరి నారాయణుడు ఏం పాపం చేసారు? వాస్తవానికి ధనమేమీ లక్ష్మి నుండి లభించదు, ధనము జగదాంబ నుండి లభిస్తుంది. జగదాంబయే మళ్ళీ లక్ష్మిగా అవుతారని మీకు తెలుసు. కావున వారిద్దరినీ వేరు చేసేసారు. జగదాంబను ప్రతీది అడుగుతారు. ఏదైనా దుఃఖం కలిగినా, కొడుకు మరణించినా, జగదాంబను - రక్షించండి, కొడుకును ఇవ్వండి, ఈ అనారోగ్యాన్ని దూరం చేయండి అని కోరుకుంటారు. ఎన్నో కోరికలు పెట్టుకుంటారు. లక్ష్మి వద్దకు ఒక్క ధనం యొక్క కోరికను మాత్రమే పెట్టుకుని వెళ్తారు. అంతే. జగదాంబ సర్వ కామనలను పూర్తి చేసేవారు. ఆమె ధనవంతులుగా చేస్తారు. ఈ సమయంలో మీ కామనలన్నీ పూర్తవుతాయి. ఇక్కడ ధనమేమీ ఇవ్వరు, కేవలం చదివిస్తారు - తద్వారా మీరు ఎలా ఉన్నవారు ఎలా అవుతారు, మళ్ళీ లక్ష్మిగా అయినప్పుడు ధనవంతులుగా అవుతారు. ఈ సమయంలో శక్తి మీలో ఉంది, దీని ద్వారా మీరు అన్ని కామనలను పూర్తి చేయగలుగుతారు. జగదాంబ దానాన్ని ఇస్తారు, లక్ష్మి ఏమైనా దానాన్ని ఇస్తారా. అక్కడ దానము ఇవ్వరు. ఆకలి ఉండనే ఉండదు. పేదవారు ఎవరూ ఉండరు. సత్యయుగంలో రావణుడు ఉండడు. ఇక్కడ రావణుడిని కాలుస్తారు. దసరా తర్వాత మళ్ళీ దీపావళిని జరుపుకుంటారు, సంతోషాలను జరుపుకుంటారు ఎందుకంటే రావణ రాజ్యం వినాశనమై రామ రాజ్యం స్థాపన అయితే సంతోషము కలుగుతుంది. ఇంటింటిలోనూ ప్రకాశము వస్తుంది. మీ ఆత్మలోకి ప్రకాశము వస్తుంది. ఏదైతే సంగమయుగంలో ఉంటుందో, అది సత్యయుగంలో ఉండదు. మీరు త్రికాలదర్శులు. అక్కడైతే మీరు ప్రారబ్ధాన్ని అనుభవిస్తారు. ఈ జ్ఞానమంతటినీ మర్చిపోతారు. సంగమంలో స్థాపన మరియు వినాశనము జరుగుతాయి. స్థాపన జరిగింది అంటే, ఇక అంతే. ఈ ఉత్సవాలు మొదలైనవాటి జ్ఞానం మీకే ఉంది. అజ్ఞానీ మనుష్యులు ఏమీ అర్థం చేసుకోరు. చాలా వ్యర్థ విస్తారాలు చేస్తారు, కానీ ఏమీ లేదు. మీరు ప్రాక్టికల్ గా చూస్తున్నారు - సత్యయుగంలో ఈ విషయాలేవీ ఉండవు. నారదుని విషయం కూడా శాస్త్రాలలో ఉంది, మిమ్మల్ని కూడా అడగడం జరుగుతుంది. మీరంటారు - బాబా, మేము లక్ష్మిని వరిస్తాము లేక నారాయణుడిని వరిస్తాము. అప్పుడు తండ్రి అంటారు - మీలో మీరు చూసుకోండి, ఏ వికారాలు లేవు కదా. ఒకవేళ క్రోధము మొదలైనవి ఉన్నట్లయితే ఎలా వరించగలరు? అయితే ఇప్పుడింకా ఎవరూ సంపూర్ణంగా అవ్వలేదు. కానీ అలా అవ్వాలి, ఈ భూతాలను పారద్రోలాలి, అప్పుడే అంతటి పదవిని పొందగలరు. గురువు కూడా చాలా విచిత్రమైనవారు లభించారు. తండ్రి అయితే సర్వగుణ సంపన్నుడు, జ్ఞానసాగరుడు, ఆనందసాగరుడు, కావున ఎవరైతే వచ్చి పిల్లలుగా అవుతారో, వారిని కూడా సర్వగుణ సంపన్నులుగా, ద్వికిరీటధారీ దేవతలుగా తయారుచేస్తారు. తప్పకుండా మీరు అలా తయారవుతున్నారు. దేవతలకు రెండు కిరీటాలు ఉంటాయి. మీరు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చారు. వారసత్వాన్ని తీసుకోవాలి, చదువుకోవాలి. పాయింట్లు అయితే ఎన్నో వెలువడుతూ ఉంటాయి. ఒకవేళ చదువుకోకపోతే ఇతరులకు ఎలా అర్థం చేయించగలరు? డ్రామా యథావిధిగా రిపీట్ అవుతుంది. ఈ జ్ఞానాన్ని ఇప్పుడు మీరు అర్థం చేసుకుంటారు, ఆ తర్వాత ఇది మాయమైపోతుంది. ఈ లంక మొదలైనవి ఏవైతే చూపిస్తారో, అవి కూడా లేవు. రావణుడి జన్మ ఎప్పుడు జరిగింది? ద్వాపరములో దేవతలు వామ మార్గంలోకి వెళ్ళినప్పటి నుండి వికారులుగా అవ్వడం మొదలుపెడతారు అని రాయబడి ఉంది. భక్తి కూడా మొదట అవ్యభిచారిగా ఉండేది, ఆ తర్వాత వ్యభిచారిగా అవుతుంది. ఇప్పుడైతే మనుష్యులు స్వయానికి పూజలు చేయించుకోవడం మొదలుపెట్టారు. తండ్రి అంటారు, నేను భ్రష్టాచారీ ప్రపంచ వినాశనాన్ని మరియు శ్రేష్ఠాచారీ ప్రపంచ స్థాపనను చేయడానికే వచ్చాను. తప్పకుండా మొదట స్థాపన చేస్తారు, ఆ తర్వాత వినాశనం చేస్తారు. ఇది నా కల్ప-కల్పం యొక్క పాత్ర. భ్రష్టాచారుల నుండి శ్రేష్ఠాచారులుగా తయారుచేయడానికి కూడా సమయం పడుతుంది. ఎప్పటివరకైతే తండ్రి కూర్చొని చదివిస్తారో, అప్పటివరకు చదువుకోవాలి. కల్పక్రితం ఎవరు ఎంత చదువుకున్నారో, వారే చదువుకుంటారు. చాలామంది పిల్లలు నడుస్తూ-నడుస్తూ - చాలు, ఇక మేము నడవలేము అని అంటారు. అరే, నిందా-స్తుతి, మాన-అవమానాలు ఇవన్నీ జరుగుతాయి. మీరు చదువును ఎందుకు విడిచిపెడతారు. అందరికన్నా ఎక్కువ నింద శ్రీకృష్ణునికి జరిగింది. ఎన్ని కళంకాలను మోపారు. మరి ఇటువంటి శ్రీకృష్ణుడిని ఎందుకు పూజిస్తున్నారు? వాస్తవానికి నిందలు ఇప్పుడు వీరికి (బ్రహ్మకు) లభిస్తాయి. మొత్తం సింధ్ అంతటా నింద జరిగింది, కానీ వాళ్ళు ఏమీ చేయలేకపోయారు. ఇదంతా కూడా ఒక ఆటే. ఇది కొత్త విషయమేమీ కాదు, కల్పక్రితం కూడా నిందలపాలు అయ్యారు, నదిని దాటారు. మీరు సింధ్ నుండి బయట వచ్చి ఇటువైపుకు వచ్చేసారు కదా. ఈ విధంగా ఈ దాదా వస్తూ-వెళ్తూ ఉండేవారు, అంతేకానీ శ్రీకృష్ణుడు కాదు. ఇప్పుడు మనం రాజ్యాన్ని పొందుతామని, మళ్ళీ పోగొట్టుకుంటామని మీకు తెలుసు. ఇది కూడా ఒక ఆటే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక

పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సర్వుల మనోకామనలను పూర్తి చేసే కామధేనువు (జగదాంబ) వలె అవ్వాలి. దానాన్ని ఇస్తూ ఉండాలి.

2. నిందా-స్తుతిలో స్థితిని సమానంగా ఉంచుకోవాలి. ఇవన్నీ జరుగుతున్నప్పటికీ చదువును విడిచిపెట్టకూడదు. దీనిని ఆటగా భావిస్తూ దాటివేయాలి.

వరదానము:- తమ శక్తి స్వరూపము ద్వారా అలౌకికతను అనుభవము చేయించే జ్వాలా స్వరూప భవ

ఇప్పటివరకు దీపమైన తండ్రి యొక్క ఆకర్షణ ఉంది, తండ్రి కర్తవ్యము నడుస్తూ ఉంది, పిల్లల కర్తవ్యం గుప్తంగా ఉంది. కానీ ఎప్పుడైతే మీరు మీ శక్తి స్వరూపంలో స్థితులవుతారో, అప్పుడు సంపర్కంలోకి వచ్చే ఆత్మలు అలౌకికతను అనుభవం చేస్తారు. ఎప్పుడైతే సంగఠిత రూపంలో మీరు జ్వాలా స్వరూపంగా, లైట్ హౌస్ గా అవుతారో, అప్పుడు బాగుంది-బాగుంది అని అనేవారికి మంచిగా తయారయ్యేందుకు ప్రేరణ లభిస్తుంది. మాస్టర్ సర్వశక్తివాన్ యొక్క స్టేజ్, స్టేజ్ పైకి వచ్చినట్లయితే అందరూ మీ ముందు దీపపు పురుగుల వలె తిరగటము మొదలుపెడతారు.

స్లోగన్:- తమ కర్మేంద్రియాలను యోగాగ్నిలో జ్వలింపజేసేవారే సంపూర్ణ పావనులుగా అవుతారు.